Literacy for a Billion

Movie: Sandade Sandadi
Year: 2002

Song: I Am In Love
Lyricist: Samavedam Shanmukha Sharma

అయామ్ ఇన్ లవ్
అయామ్ ఇన్ లవ్
అయామ్ ఇన్ లవ్

అయామ్ ఇన్ లవ్
అయామ్ ఇన్ లవ్
అయామ్ ఇన్ లవ్

ఔనా ఔనా ప్రేమలోన
అప్పుడే పడ్డానా
ఏదేమైనా ఈ హైరాన
తప్పదమ్మ ఎప్పుడైనా

ఇన్నాళ్ళుగ ఎదలో
దాగిన రూపం
ఎదురై కనబడగా

ఔనా ఔనా ప్రేమలోన
అప్పుడే పడ్డానా
ఏదేమైనా ఈ హైరాన
తప్పదమ్మ ఎప్పుడైనా

అంతా నువ్వే కాగా
ఆనందం నువ్వై రాగా
నీ సొంతమై చేరుకున్నాగా

ఎటు నువ్వెళుతూ ఉన్నా
నువ్వెళ్ళే దారుల్లోనా
నీ నీడనై నేనున్నా...

నువ్వే నవ్వంగానే
నే దోసిలి పడుతూ ఉన్నా
ముత్యాలే అనుకున్నా

నీ చెక్కిలి నొక్కుల్లోనా
నే చిక్కుకు పోతూ ఉన్నా
నీ చెంతకి చేరుకున్నా
హృదయమా అంతే లేని
హాయిలోకి పయనమా

ప్రియతమా
అంతు పట్టనివ్వదమ్మ
ప్రేమ మహిమ

ఔనా ఔనా ప్రేమలోన
అప్పుడే పడ్డానా
ఏదేమైనా ఈ హైరాన
తప్పదమ్మ ఎప్పుడైనా

కనురెప్పల్లో దూరి
నా కలగా నువ్వే చేరి
నా లోకమే నువ్వుగ మారి
పువ్వుల పరిమళమంతా
నీ జాడను అందిస్తుంటే
నీ జంటనే చేరాలీ...

నాలుగు దిక్కుల్లోనా
నీ చిత్రాలే చూడాలి
నా గుండెల్లో నువ్వుండాలీ
నా ఊపిరిలో గాలి
నీ పేరే జపియించాలి
నీ కోసమే బ్రతకాలీ

చిటికెలో నీ చేతుల్లో

PlanetRead is a tax-exempt, not-for-profit: 501(c) (3) in the United States and 80(G) in India.

PlanetRead

Literacy for a Billion

బంధించావే మనసునీ

చిలిపిగా నీ మాయల్లో
ముంచేశావే నా మదినీ

ఔనా ఔనా ప్రేమలోన
అపుడే పడ్డానా
ఏదేమైనా ఈ హైరాన
తప్పదమ్మ ఎప్పుడైనా
ఇన్నాళ్ళుగ

ఎదలో దాగిన రూపం
ఎదురై కనపడగా

అయామ్ ఇన్ లవ్
అయామ్ ఇన్ లవ్
అయామ్ ఇన్ లవ్

అయామ్ ఇన్ లవ్
అయామ్ ఇన్ లవ్
అయామ్ ఇన్ లవ్

*Disclaimer: PlanetRead does not own these lyrics and is not using them for any commercial purpose. For over 20 years, PlanetRead has been subtitling Bollywood songs for mass literacy. These lyrics are being offered as part of PlanetRead's literacy development initiative.*

*PlanetRead is a tax-exempt, not-for-profit: 501(c) (3) in the United States and 80(G) in India.*